sakshieducation.com

This Question Paper contains 3 Printed Pages

**New Syllabus**

**02T(A)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

**Time : 2.45 Hours]** **[Maximum Marks : 40**

## Part-A

***Time : 2.15 Hours*** ***Marks : 30***

**సూచన :** మొదటి 15 ని॥లు ప్రశ్నపత్రం చదువండి. మిగతా 2 గం॥ల సమయంలో జవాబులు రాయండి.

**I. అవగాహన – ప్రతిస్పందన (చదవడం – అవగాహన చేసుకోవడం)**

**(అ)** కింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. **5×1=5**

అప్పుడప్పుడే నిద్రకుపక్రమిస్తున్న జటాయువుకు సీతాదేవి ఆర్తనాదాలు వినబడ్డాయి. చూసే సరికల్లా సీతను అపహరించుకు పోతున్న రావణుడు కంటపడ్డాడు. జటాయువు రావణుణ్ణి ఎదిరించాడు. ఇద్దరి మధ్య పోరు హోరాహోరీగా సాగింది. చివరకు రావణుడు ఖడ్గంతో జటాయువు రెక్కలను, కాళ్ళను నరికివేశాడు. నేలపై కూలాడు జటాయువు. రక్తంతో తడిసి ముద్దయిన అతణ్ణి చూసి ఆత్మబంధువును పోగొట్టుకున్నట్లు సీత ఆక్రందించింది.

1. జటాయువు రావణుణ్ణి ఎందుకు ఎదిరించాడు?
2. జటాయువుకి సీతాదేవి ఆర్తనాదాలు ఎప్పుడు వినబడినాయి?
3. సీతాదేవి ఎందుకు ఆక్రందించింది?
4. పై పేరాలో పోరు ఎవరెవరి మధ్య జరిగింది?
5. పై పేరాలోని జాతీయాలు గుర్తించి రాయండి.



sakshieducation.com

sakshieducation.com



(ఛ) కింది పేరా చదివి పట్టికను పూరించండి. 5×1=5

తెలుగు సాహిత్యం మొదట పద్యగద్యాల మిశ్రితమై వెలువడినా తరువాత కాలంలో పద్య కావ్యాలు, గద్య కావ్యాలు వేరువేరుగా వెలుగు చూశాయి. పద్య గద్య మిశ్రిత రచనలు చంపూ కావ్యాలు. 18వ శతాబ్దం వరకూ ఈ రచనా సంప్రదాయం సాహిత్య రంగంలో కొనసాగింది. 19వ శతాబ్దం నుండి ఆంగ్లభాష, సాహిత్యాల అధ్యయన ప్రభావంతో ఆ భాషలోని వివిధ రచనా రీతులు తెలుగువారికి పరిచయం అయినాయి. అలా తెలుగులోకి ప్రవేశించిన రచనా ప్రక్రియ నవల. ఈ ప్రక్రియను తెలుగునాట ప్రచారంలోకి తెచ్చినవాడు కందుకూరి వీరేశలింగం పంతులుగారు.

| | |
|---|---|
| 6. పద్యగద్యాల మిశ్రిత కావ్యాలు | .................................. |
| 7. 19వ శతాబ్దానికి పూర్వం తెలుగు భాషలో లేని ప్రక్రియ | .................................. |
| 8. పలు రచనా రీతులు తెలుగులోకి రావడానికి కారణం | .................................. |
| 9. నవలా ప్రక్రియకు తెలుగునాట ఆద్యుడు | .................................. |
| 10. తెలుగు సాహిత్యం మొదట ఎలా ఉంది? | .................................. |

(జ) కింది పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1×5=5

11. ఆ కంఠంబుగ .................... శిలోంఛప్రక్రముల్ తాపసుల్!

(ఝ) కింది పద్యాన్ని చదివి అర్థం చేసుకోండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×1=5

భూమి నాదియన్న భూమి ఫక్కున నవ్వు
ధనము నాదియన్న ధనము నవ్వు
కదన భీతుఁజూచి కాలుండు నవ్వును
విశ్వదాభిరామ వినురవేమ.



sakshieducation.com

sakshieducation.com



12. భూమి ఫక్కున ఎందుకు నవ్వుతుంది?

13. ధనము నాది అంటే ధనము ఏం చేస్తుంది?

14. కదన భీతుడంటే మీకేమర్థమైంది?

15. పై పద్యంలోని మకుటం ఏది?

16. పై పద్యాన్ని రాసిన కవి ఎవరు?

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

**సూచన :** కింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి. **2×5=10**

17. మీ పాఠశాలలో జరిగిన స్వయం పాలనా దినోత్సవం గురించి మిత్రునికి లేఖ రాయండి.

18. మీ పాఠశాల వార్షికోత్సవానికి ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్ వస్తున్నాడు. అతనిని ఇంటర్వ్యూ చేయడానికి ప్రశ్నావళి తయారు చేయండి.

19. "సమాజంలోని మూఢనమ్మకాలను పారదోలడం" అనే అంశంపై కరపత్రం తయారుచేయండి.

---

sakshieducation.com



sakshieducation.com